# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

వరంగల్ | మంగళవారం-13-జనవరి 2026 | సంపుటి:3 | సంచిక:226 | పేజీలు:8 | వెల: రూ.5 | www.telanganamuchatlu.in




## దివ్యాంగులు ఆత్మగౌరవంతో నిలబడాలి..

**మానవీయ కోణంతో ప్రభుత్వం : సీఎం రేవంత్ రెడ్డి**

**దివ్యాంగులకు రూ.50 కోట్లతో సహాయ ఉపకరణాల పంపిణీ**

**బాల భరోసా ప్రారంభం.. వృద్ధుల కోసం ప్రణామ్ డే–కేర్ కేంద్రాలు**

**సమాన అవకాశాలు, సామాజిక న్యాయమే ప్రభుత్వ ధ్యేయం**

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

సమాజంలో దివ్యాంగులు ఆత్మగౌరవంతో, ఆత్మవిశ్వాసంతో జీవించే విధంగా సహాయ సహకారాలు అందించడంలో ప్రభుత్వం మానవీయ కోణంతో పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దివ్యాంగులు కుటుంబానికి భారమవుతున్నామన్న ఆత్మన్యూనతతో ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి దివ్యాంగులకు వివిధ సహాయ ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాల భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు, వయోవృద్ధుల సంక్షేమం కోసం 'ప్రణామ్' పేరుతో డే-కేర్ కేంద్రాలను వర్చువల్‌గా ఆవిష్కరించారు.

మిగతా 2లో..



## రోడ్డు భద్రతపై కఠిన నిర్ణయాలు అవసరం

**ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక వ్యవస్థ**

**చలాన్లు ఆటోమేటిక్‌గా బ్యాంక్ ఖాతాల నుంచే కట్ చేయాలి**

**రోడ్డు ప్రమాదాలను హత్యలుగానే పరిగణించాలి**

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

రోడ్డు భద్రతను అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంగా గుర్తించి ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. ఒకప్పుడు శాంతిభద్రతలే ప్రధాన సమస్యగా ఉండేవని, ఇప్పుడు ట్రాఫిక్ నియంత్రణ అతిపెద్ద సవాలుగా మారిందని చెప్పారు. రోడ్డు భద్రతపై విద్యార్థి దశ నుంచే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సీఎం నొక్కిచెప్పారు. సిగ్నల్ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు రవాణా వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణను ప్రధాన ఎజెండాగా తీసుకుని విధివిధానాలతో కూడిన నూతన చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

మిగతా 2లో..



## సన్మానం తీరు మారింది..!

- రహదారి కోసం పోరాడిన వారినే అభినందించిన హైడ్రా కమిషనర్
- ప్రజల చైతన్యానికి సెల్యూట్ చేసిన హైడ్రా

మేడ్చల్–మల్కాజిగిరి, (తెలంగాణ ముచ్చట్లు):

ప్రజల విజ్ఞప్తుల మేరకు పనులు చేసి పెట్టిన అధికారులను సన్మానించడం సాధారణంగా కనిపించే దృశ్యం. కానీ ఈసారి ఆ సన్నివేశం పూర్తిగా భిన్నంగా మారింది. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మున్సిపాలిటీలోని డాలర్ మెడోస్ కాలనీ నివాసితులు హైడ్రా కార్యాలయానికి కృతజ్ఞతలు చెప్పేందుకు వచ్చారు.

2లో



పోలవరం–నల్లమల సాగర్‌పై

## తెలంగాణకు ద్రోహం

- సుప్రీంకోర్టు సాక్షిగా రేవంత్ రెడ్డి నిజస్వరూపం బయటపడింది: హరీష్ రావు
- బలహీనమైన రిట్‌తో ఏపీకి అనుకూలంగా వ్యవహారం

మేడ్చల్–మల్కాజిగిరి, (తెలంగాణ ముచ్చట్లు):

పోలవరం–నల్లమల సాగర్ ప్రాజెక్టుల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీరును మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా విమర్శించారు. విచారణకు అర్హత లేని పిటిషన్‌ను సుప్రీంకోర్టులో దాఖలు చేసి, అక్రమంగా నిర్మిస్తున్న పోలవరం–నల్లమల సాగర్‌కు పూర్తి స్థాయిలో సహకరిస్తున్న రేవంత్ రెడ్డి నిజస్వరూపం ఇప్పుడు సుప్రీంకోర్టు సాక్షిగా బట్టబయలైందన్నారు. ఇది తెలంగాణకు చేసిన చారిత్రక ద్రోహమని ఆయన ఆరోపించారు.

2లో



## మండలాలు–జిల్లాల పునర్వ్యవస్థీకరణపై హైకోర్టు/సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జీతో కమిషన్

- సంక్రాంతి కానుకగా ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ విడుదల
- ఉద్యోగులే ప్రభుత్వానికి బలం – సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

మండలాలు, రెవెన్యూ డివిజన్లు, జిల్లాల పునర్వ్యవస్థీకరణపై రాష్ట్రవ్యాప్తంగా వస్తున్న డిమాండ్ల నేపథ్యంలో వాటిపై సమగ్ర అధ్యయనం చేయడానికి సుప్రీంకోర్టు లేదా హైకోర్టు రిటైర్డ్ జడ్జీ నేతృత్వంలో ఒక ఉన్నతస్థాయి కమిషన్‌ను నియమించనున్నట్లు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రజాభిప్రాయాలను సేకరించి, శాస్త్రీయంగా అధ్యయనం చేసి నిర్ణయాలు తీసుకునే విధంగా కమిషన్ పనిచేస్తుందని సీఎం స్పష్టం చేశారు.

మిగతా 2లో..

## సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలతో ప్రజలకు సులభ సేవలు

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- సామాన్యుల సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- పారదర్శకత–అవినీతి రహిత పాలన దిశగా కీలక సంస్కరణలు
- ప్రైవేట్ బిల్డర్ల సహకారంతో ఆధునిక భవనాల నిర్మాణం




హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

సామాన్య ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న విప్లవాత్మక నిర్ణయాలకు సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలే నిదర్శనమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖను పూర్తిగా పారదర్శకంగా, అవినీతి రహితంగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కీలక సంస్కరణలు అమలు చేస్తోందన్నారు. ఈ క్రమంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లి మండలంలో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ భవనాన్ని ప్రైవేట్ రంగానికి చెందిన బిల్డర్లు నిర్మించనుండగా, ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ఈ ప్రాజెక్టు అమలవుతుందని మంత్రి వివరించారు. నిర్మాణంతో పాటు కనీసం ఐదేళ్ల పాటు నిర్వహణ బాధ్యత కూడా అదే సంస్థలదేనని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణం చేపడతామని మంత్రి తెలిపారు.

మిగతా 2లో..



## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి : మంత్రి పొన్నం ప్రభాకర్

- ఈనెల 23 నుంచి పాత బజార్‌లో బ్రహ్మోత్సవాలు
- 1వ తేదీన వైభవంగా శోభాయాత్ర
- కుటుంబ సమేతంగా పాల్గొనాలి : ప్రజలకు పిలుపు

కరీంనగర్ (తెలంగాణ ముచ్చట్లు):

కరీంనగర్ జిల్లాలోని పాత బజార్ శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, కరీంనగర్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు అంజన్ కుమార్‌తో పాటు ఆలయ చైర్మన్, ఈవో, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

2లో

## పోలవరం–నల్లమల సాగర్ కేసు విచారణలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**సుప్రీంకోర్టులో తెలంగాణ అభ్యంతరాల దాఖలు.. అంతర్రాష్ట్ర నీటి హక్కులపై ప్రభుత్వ వాదనలు**



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం-నల్లమల సాగర్ సాగునీటి ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన అభ్యంతరాలపై సుప్రీంకోర్టులో కీలక విచారణ జరిగింది. ఈ కేసు విచారణకు రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వయంగా హాజరై, ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ముందు విచారణను పర్యవేక్షించారు. తెలంగాణ ప్రభుత్వ తరఫున సీనియర్ సుప్రీంకోర్టు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. తెలంగాణ అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డితో పాటు, సెంట్రల్ వాటర్ కమిషన్ మాజీ చైర్మన్ వోహ్రా, న్యాయవాదులు సాత్విక్, సుమంత్, ప్రియాన్ష్ కూడా ఈ విచారణలో పాల్గొన్నారు.


మిగతా 2లో..

మహబూబ్‌నగర్–నారాయణపేటలో

## బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

- పట్టణాలు–పల్లెల అభివృద్ధికి కేసీఆర్ నాయకత్వమే కారణం : కేటీఆర్
- గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు అభినందనలు
- పట్టణ ప్రగతి–పల్లె ప్రగతితో రూపాంతరం
- కాంగ్రెస్ రెండేళ్ల పాలనపై తీవ్ర విమర్శలు

8లో



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# రోడ్డు భద్రతపై కఠిన నిర్ణయాలు అవసరం

(మొదటి పేజీ తరువాయి)

డీజీ, అదనపు డీజీ స్థాయి అధికారుల పర్యవేక్షణలో రోడ్డు భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.

ట్రాఫిక్ నియంత్రణ కోసం గూగుల్‌తో అవగాహన ఒప్పందం చేసుకున్నామని, సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసి ఆధునిక సాంకేతిక వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశంలో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుండగా, ప్రతి మూడు నిమిషాలకు ఒకరు ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రైవింగ్ చేసేప్పుడు మనం తప్పు చేయకపోయినా ఎదుటివారి నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు పోతున్నాయని, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా జరిగే ప్రమాదాలను హత్యలుగానే పరిగణించాలన్నారు.

మైనర్లు వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి ఉల్లంఘనలను కఠినంగా నియంత్రించాలని సీఎం ఆదేశించారు. చలాన్లు విధించి మళ్లీ డిస్కౌంట్లు ఇచ్చే విధానాన్ని నిలిపివేయాలని, వాహనాలను బ్యాంక్ ఖాతాలతో అనుసంధానం చేసి చలాన్ పడిన వెంటనే ఆటోమేటిక్‌గా డబ్బులు కట్ అయ్యేలా బ్యాంకులతో సమన్వయం చేసుకునే ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు కారణమవుతున్న తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయాలని, చిన్నతనం నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తేనే ప్రమాదాలను అరికట్టవచ్చని పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రమాదాల నివారణకు ప్రణాళిక రూపొందించిన పోలీసు శాఖను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అభినందించారు.



డీజీ, అదనపు డీజీ స్థాయి అధికారుల పర్యవేక్షణలో రోడ్డు భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.

ట్రాఫిక్ నియంత్రణ కోసం గూగుల్‌తో అవగాహన ఒప్పందం చేసుకున్నామని, సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేసి ఆధునిక సాంకేతిక వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. దేశంలో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుండగా, ప్రతి మూడు నిమిషాలకు ఒకరు ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రైవింగ్ చేసేప్పుడు మనం తప్పు చేయకపోయినా ఎదుటివారి నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు పోతున్నాయని, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా జరిగే ప్రమాదాలను హత్యలుగానే పరిగణించాలన్నారు.

మైనర్లు వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి ఉల్లంఘనలను కఠినంగా నియంత్రించాలని సీఎం ఆదేశించారు. చలాన్లు విధించి మళ్లీ డిస్కౌంట్లు ఇచ్చే విధానాన్ని నిలిపివేయాలని, వాహనాలను బ్యాంక్ ఖాతాలతో అనుసంధానం చేసి చలాన్ పడిన వెంటనే ఆటోమేటిక్‌గా డబ్బులు కట్ అయ్యేలా బ్యాంకులతో సమన్వయం చేసుకునే ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు కారణమవుతున్న తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయాలని, చిన్నతనం నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తేనే ప్రమాదాలను అరికట్టవచ్చని పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రమాదాల నివారణకు ప్రణాళిక రూపొందించిన పోలీసు శాఖను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా అభినందించారు.

# దివ్యాంగులు ఆత్మగౌరవంతో నిలబడాలి..

(మొదటి పేజీ తరువాయి)



దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ప్రభుత్వం గతంలో ఎప్పుడూ లేని విధంగా రూ.50 కోట్లు కేటాయించిందని సీఎం వెల్లడించారు.

విద్య, ఉద్యోగాల్లో దివ్యాంగులకు అవసరమైన రిజర్వేషన్లు కల్పించడంతో పాటు, దివ్యాంగులు-దివ్యాంగులు వివాహం చేసుకుంటే రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందించాలన్న నిర్ణయం తీసుకున్నామని సీఎం తెలిపారు. క్రీడల్లో దివ్యాంగులు రాణించేలా అన్ని విధాల ప్రోత్సాహం అందిస్తున్నామని, పారా ఒలింపిక్స్‌లో ప్రతిభ చూపిన దివ్యాంగ యువతికి ఉద్యోగం కల్పించినట్లు గుర్తుచేశారు. దివ్యాంగులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

ట్రాన్స్‌జెండర్ల విషయంలో కూడా ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరిస్తోందని సీఎం చెప్పారు. వారికి ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు కేటాయించడంతో పాటు, మున్సిపల్ కార్పొరేషన్లలో కో-ఆప్షన్ సభ్యులుగా ప్రాతినిధ్యం కల్పించే అంశాన్ని మంత్రివర్గ సమావేశంలో చర్చించాలని సూచించారు. అలాగే వృద్ధుల సంక్షేమం కోసం దేశంలోనే తొలిసారిగా ప్రభుత్వం కుటుంబ పెద్దగా మారి డే-కేర్ కేంద్రాలను ప్రారంభిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనరసింహ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్తో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలతో ప్రజలకు సులభ సేవలు




(మొదటి పేజీ తరువాయి)

మొదటి దశలో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో, రెండో దశలో జిల్లా కేంద్రాల్లో, మూడో దశలో నియోజకవర్గ కేంద్రాల్లో ఈ భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. తొలి దశలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి భవనాల నిర్మాణం కొనసాగుతోందన్నారు. సమీకృత కార్యాలయాల్లో పెళ్లి రిజిస్ట్రేషన్‌కు వచ్చే కొత్త జంటలు, చిన్న పిల్లలతో వచ్చే తల్లులు, పేదలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ శాఖను ఆదాయ వనరుగా కాకుండా ప్రజలకు సేవలు అందించే కేంద్రంగా ప్రభుత్వం చూస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రావుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# మండలాలు–జిల్లాల పునర్వ్యవస్థీకరణపై
# హైకోర్టు/సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జీతో కమిషన్

(మొదటి పేజీ తరువాయి)

అదే సమయంలో సంక్రాంతి పండుగ కానుకగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డీఏ విడుదలకు సంబంధించిన ఫైలుపై తాను సంతకం చేసినట్టు తెలిపారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ రూపొందించిన 2026 డైరీ, క్యాలెండర్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉద్యోగులు, పాలన, ఆర్థిక పరిస్థితి, పునర్వ్యవస్థీకరణ వంటి అంశాలపై విస్తృతంగా మాట్లాడారు.

కమిషన్ విధానం - ప్రజల మాటే ప్రాతిపదిక

ఇటీవల మండలాలు, జిల్లాల సరిహద్దులు మార్చాలనే డిమాండ్లు పెరుగుతున్నాయని పేర్కొన్న సీఎం, వాటిపై తొందరపాటు నిర్ణయాలు ఉండవని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు లేదా హైకోర్టు రిటైర్డ్ జడ్జీ నేతృత్వంలో నిపుణులు, ఉన్నతాధికారులతో కమిషన్ ఏర్పాటు చేస్తామని, అది జిల్లాలు, ప్రాంతాల్లో పర్యటించి నియోజకవర్గాల పునర్విభజన తరహాలో అధ్యయనం చేస్తుందని తెలిపారు. ప్రజల అభిప్రాయాలను సేకరించి నివేదిక రూపొందించిన తర్వాత అసెంబ్లీ ముందు ఉంచి చర్చించి, రేషనలైజేషన్‌పై మార్గదర్శకాలు విడుదల చేస్తామని వెల్లడించారు.

ఆర్థిక స్థితి - వాస్తవాలను దాచలేదు

రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న బకాయిల వివరాలను సీఎం స్పష్టంగా వెల్లడించారు. ఉద్యోగుల బెనిఫిట్స్‌కు సంబంధించిన బకాయిలు సుమారు 11 వేల కోట్ల రూపాయలు, కాంట్రాక్టర్లకు చెల్లించాల్సినవి 40 వేల కోట్ల రూపాయలు, సింగరేణి-విద్యుత్ సంస్థలకు సంబంధించిన బకాయిలు ఇతర బాధ్యతలతో కలిపి మొత్తం 1.11 లక్షల కోట్ల రూపాయలు ఉన్నాయని చెప్పారు. బ్యాంకు రుణాలు కలుపుకుంటే మొత్తం అప్పుల భారం సుమారు 8.11 లక్షల కోట్ల రూపాయలుగా ఉందని తెలిపారు. ఈ వాస్తవాలన్నింటినీ అధికారం చేపట్టిన వెంటనే శాసనసభలో శ్వేతపత్రం ద్వారా చర్చకు పెట్టామని గుర్తు చేశారు.

నెలకు సగటున 30 వేల కోట్ల రూపాయలు అవసరమవుతుండగా, రాష్ట్రానికి వచ్చే ఆదాయం 18 వేల నుంచి 18,500 కోట్ల రూపాయల మధ్యే ఉందని చెప్పారు. మధ్య తరగతి ఉద్యోగి కుటుంబాన్ని ఎలా జాగ్రత్తగా ముందుకు నడిపిస్తాడో, ప్రభుత్వం కూడా అలాగే ఒక్కొక్కటిగా సమస్యలు సవరించుకుంటూ ముందుకు సాగుతోందని వ్యాఖ్యానించారు.

ఉద్యోగులే ప్రభుత్వానికి గౌరవం

ప్రభుత్వాన్ని నడిపిస్తున్నది లక్షలాది ఉద్యోగులేనని సీఎం స్పష్టం చేశారు. సమాజంలో ప్రభుత్వానికి గౌరవం నిలబడటానికి ప్రధాన కారణం ఉద్యోగులేనని, సంక్షేమ పథకాలను పేదల వద్దకు చేర్చే సారథులు కూడా వారేనని అన్నారు. గత ప్రభుత్వంలో జీతాలు ఎప్పుడు పడతాయో అనిశ్చితి ఉండేదని, ప్రస్తుతం సమయానికి చెల్లింపులు జరుగుతున్నాయని గుర్తుచేశారు.

డీఏ విడుదల వల్ల ప్రభుత్వంపై ప్రతి నెలా సుమారు 225 కోట్ల రూపాయల అదనపు భారం పడుతుందని చెప్పారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఆరోగ్య భద్రత, సంఘాల కార్యాలయాల నిర్మాణంలో ప్రభుత్వం సానుకూలంగా ఉంటుందని హామీ ఇచ్చారు. సంఘాల కార్యాలయాల నిర్మాణానికి ఉద్యోగులు ఎంత చెల్లిస్తే అంత మొత్తాన్ని మ్యాచింగ్ గ్రాంట్‌గా ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో గెజిటెడ్ అధికారుల కార్యాలయానికి స్థలం కేటాయిస్తామని చెప్పారు.

ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఆరోగ్య భద్రతగా 1 కోటి రూపాయల ప్రమాద బీమా సౌకర్యం కల్పించడంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. పదవీ విరమణ వయస్సు 58 నుంచి 61కి పెరగడం వల్ల ప్రస్తుతం ప్రతి నెలా దాదాపు వెయ్యి మంది రిటైర్ అవుతున్నారని, వారి బెనిఫిట్స్ చెల్లింపుల కోసం ప్రభుత్వం ప్రతి నెలా క్రమంగా చర్యలు తీసుకుంటోందని తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఈ చెల్లింపులు మరింత పెంచుతామని హామీ ఇచ్చారు.

ప్రభుత్వంలో ఉద్యోగులు, పాలకులు వేర్వేరు కాదని, అందరూ ఒకటేనని సీఎం పేర్కొన్నారు. ఆదాయం పెంచేందుకు కొత్త పన్నులు విధించబోమని, లొసుగులు ఉన్న చోట సవరించి పన్ను ఎగ్గొట్టే వారిని గుర్తిస్తే ఆదాయం పెరుగుతుందని చెప్పారు. అలా సంక్షేమ పథకాలు, ఉద్యోగుల జీతాలు, బెనిఫిట్స్ సమయానికి చెల్లించవచ్చని వివరించారు. ఈ ప్రభుత్వం మనందరిదేనని, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుందామని పిలుపునిచ్చారు.

## పోలవరం–నల్లమల సాగర్ కేసు విచారణలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు కలిగే నష్టాలు, అంతర్రాష్ట్ర నదీ జలాలపై రాష్ట్ర హక్కుల అంశాలను తెలంగాణ ప్రభుత్వం న్యాయస్థానం దృష్టికి తీసుకువచ్చింది. రాష్ట్ర ప్రయోజనాలను పరిరక్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం చట్టపరంగా బలమైన వాదనలు వినిపిస్తోందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

ఈ కేసు విచారణ సమయంలో నీటి పారుదల శాఖకు చెందిన అంతర్రాష్ట్ర విభాగ ఇంజినీర్లు కూడా సుప్రీంకోర్టులో హాజరయ్యారు. రాష్ట్ర నీటి హక్కుల పరిరక్షణ విషయంలో ప్రభుత్వం రాజీపడబోదని, అవసరమైతే న్యాయపోరాటాన్ని కొనసాగిస్తామని అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి : మంత్రి పొన్నం ప్రభాకర్

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఈనెల 23వ తేదీ నుంచి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు. జనవరి 1వ తేదీన శోభాయాత్రను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. బ్రహ్మోత్సవాల నిర్వహణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడానికి కరీంనగర్ ప్రజలు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మంత్రి పిలుపునిచ్చారు. భక్తిశ్రద్ధలతో జరిగే ఈ ఉత్సవాలు పట్టణానికి ప్రత్యేక శోభ తీసుకువస్తాయని పేర్కొన్నారు. ఆలయ పరిసరాల్లో భద్రత, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి సౌకర్యాలను సమర్థవంతంగా కల్పించాలని సూచించారు.

తెలంగాణ ప్రజలంతా సుఖసంతోషాలతో, పాడిపంటలతో, సమృద్ధిగా వర్షాలు కురిసి సుభిక్షంగా ఉండాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. భక్తుల సహకారంతో ఈ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరగాలని ఆయన ఆకాంక్షించారు.

## పోలవరం– నల్లమల సాగర్‌పై తెలంగాణకు ద్రోహం

(మొదటి పేజీ తరువాయి)

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో గతంలో రైతులతో రిట్ వేయించి మరీ ఏపీ ప్రాజెక్టుకు స్టే సాధించామని గుర్తు చేశారు. అలాంటిది ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే బలహీనమైన పిటిషన్ వేసి తెలంగాణకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. ఈ విషయం మీ న్యాయవాది, మీ ఎంపీ అభిషేక్ మను సింఘ్వీకు కూడా తెలియదా? అని ప్రశ్నించారు. ఈ స్థాయి విషయానికి నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూటు-బూటు వేసుకొని ఢిల్లీ వెళ్లాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీశారు.

రిట్‌ను ఉపసంహరించి సివిల్ సూట్ వేస్తామని తెలంగాణ ప్రభుత్వం చెప్పడం అంటే, పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టును పూర్తి చేసుకునేందుకు ఏపీకి గడువు ఇచ్చినట్టేనని హరీష్ రావు వ్యాఖ్యానించారు. ఏపీ, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక వాదనలు వినడం ఏండ్లు గడిచినా ముగియని ప్రక్రియగా మారుతుందని, ఈ లోగా ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టు పనులు పూర్తిచేసుకుని తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తుందని హెచ్చరించారు.

సంక్రాంతి పండుగ వేళ రేవంత్ రెడ్డి, చంద్రబాబుకు ఇచ్చిన గిఫ్ట్ సుప్రీంకోర్టులో వేసిన ఈ బలహీనమైన రిట్ అని ఆయన ఎద్దేవా చేశారు. మొదటి నుంచి రేవంత్ ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారమే ఏపీకి సహకరిస్తోందని ఆరోపించారు. ఎజెండాలో లేదంటూనే బనకచర్లపై చర్చ జరిపారని, పెట్టబోనంటూనే సంతకం పెట్టి తెలంగాణ నదీ జలాలకు మరణశాసనం రాశారని, వేయనంటూనే కమిటీ వేసి ఏపీ జల దోపిడీకి రెడ్ కార్పెట్ వేశారని విమర్శల వర్షం కురిపించారు.

టెండర్ చివరి తేదీ ముగిసిన తర్వాత సుప్రీంకోర్టుకు వెళ్లి నల్లమల సాగర్ ప్రాజెక్టుకు పరోక్షంగా అంగీకారం తెలిపారని, పస లేని రిట్ వేసి పరిపూర్ణంగా ప్రాజెక్టుకు మద్దతు ప్రకటించారని హరీష్‌రావు ఆరోపించారు. బనకచర్లను అడ్డుకుంటామని, సుప్రీంకోర్టుకు వెళ్తామని నమ్మబలికిన రేవంత్ రెడ్డి కావాలనే బలహీనమైన పిటిషన్ వేసి తెలంగాణను మోసం చేశారని అన్నారు.

పంచాయతీలు వద్దు, న్యాయస్థానాలు వద్దు మనమే కూర్చొని చర్చించుకుందాం అన్న రేవంత్ రెడ్డి మాటల అంతర్యం తెలంగాణ నీటి హక్కులను గంపగుత్తగా ఏపీకి అప్పగించడమేనా అని ప్రశ్నించారు. కృష్ణా, గోదావరి నదులపై ఏపీ ప్రభుత్వం అడ్డుకోని ప్రాజెక్టులు ఏమైనా ఉన్నాయా అని నిలదీశారు. అలాంటి పరిస్థితుల్లో నారా చంద్రబాబు నాయుడుతో దోస్తీ కట్టి తెలంగాణకు తీరని అన్యాయం చేయడాన్ని తెలంగాణ సమాజం క్షమించదన్నారు.

తెలంగాణ నీటి హక్కుల కోసం బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని, రేవంత్ రెడ్డి దుర్మార్గాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని, నీటి హక్కుల పరిరక్షణ కోసం పోరాటం చేస్తామని హరీష్‌రావు స్పష్టం చేశారు.

## సన్మానం తీరు మారింది..!

(మొదటి పేజీ తరువాయి)

అయితే రహదారి హక్కు కోసం పోరాడి, దాన్ని సాధించుకున్న మీరే నిజమైన అభినందనలకు అర్హులని చెబుతూ ఏవీ రంగనాథ్ వారినే సాలువాలతో సత్కరించారు. డాలర్ మెడోస్ కాలనీ మొత్తం 20 ఎకరాల్లో లేఔట్ వేయగా, దాదాపు 250 కుటుంబాలు అక్కడ నివాసం ఉంటున్నాయి. అయితే డెవలప్‌మెంట్ బాధ్యత తీసుకున్న వ్యక్తి సుమారు 5 ఎకరాల పరిధిలో ప్రహరీ నిర్మించి లేఔట్ ప్రకారం ఉండాల్సిన రహదారిని మూసివేయడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో వారు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే హైడ్రా క్షేత్రస్థాయిలో పరిశీలించి, రహదారిపై ఉన్న ఆటంకాలను తొలగించింది. అనంతరం దుండిగల్ మున్సిపాలిటీ అధికారులు అక్కడ సిమెంట్ రోడ్డు కూడా వేశారు. ఈ సమస్య పరిష్కారానికి కృతజ్ఞతగా హైడ్రా కమిషనర్‌ను సన్మానించాలనే ఉద్దేశంతో డాలర్ మెడోస్ కాలనీ ప్రతినిధులు కార్యాలయానికి వచ్చారు. కానీ ప్రజా హక్కుల కోసం ఐక్యంగా పోరాడి ఫలితం సాధించిన మీరే మరెందరికో ఆదర్శమని చెబుతూ కమిషనర్ వారినే సన్మానించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సమస్య పరిష్కారంలో కీలకంగా పనిచేసిన హైడ్రా ఇన్‌స్పెక్టర్ నరేష్ను కూడా కమిషనర్ అభినందించారు. ప్రజలు చైతన్యంతో ముందుకొస్తే వ్యవస్థ ఎలా స్పందిస్తుందో డాలర్ మెడోస్ ఉదాహరణగా నిలుస్తుందని, ఇలాంటి పోరాటాలు మరింతమందికి స్ఫూర్తిగా మారాలని హైడ్రా కమిషనర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# ముగ్గుల మురిపెం.. సంక్రాంతి సంబరం!





**ఖమ్మం బ్యూరో, జనవరి 12(తెలంగాణ ముచ్చట్లు):** తెలుగు లోగిళ్లలో సంక్రాంతి వెలుగులు ముందే వచ్చాయి. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు కనులవిందుగా సాగాయి. మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సాయి ప్రభాత్ నగర్‌లో జరిగిన ఈ మెగా పోటీలకు మహిళా లోకం పోటెత్తింది. ఏకంగా 825 మంది మహిళలు రంగురంగుల రంగవల్లులతో ఏదులాపురం వీధులను ఇంద్రధనుస్సులా మార్చేశారు.

అబ్బురపరిచిన సృజనాత్మకత

మహిళలు కేవలం ముగ్గులు వేయడమే కాకుండా, వాటిలో సామాజిక అంశాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను చొప్పించి తమ సృజనాత్మకతను చాటారు. రైతన్నకు భరోసా, మహిళా రక్షణ వంటి అంశాలను ప్రతిబింబించేలా వేసిన ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

విజేతలకు 'నగదు' కానుకలు

పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు

- ఏదులాపురంలో అట్టహాసంగా 'ముగ్గుల పోటీలు'
- తండోపతండాలుగా తరలివచ్చిన 825 మంది ఆడపడుచులు
- సృజనాత్మకతకు అద్దం పట్టిన రంగురంగుల రంగవల్లులు
- విజేతలకు బహుమతులు అందజేసిన మంత్రి పొంగులేటి దంపతులు, ఎంపీ రఘురాం రెడ్డి
- వృద్ధురాలి ఉత్సాహానికి మంత్రి ఫిదా.. ప్రత్యేక నగదు పురస్కారం



తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయన సతీమణి పొంగులేటి మాధురి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి: లక్ష్మిప్రసన్న (రూ. 30,000), ద్వితీయ బహుమతి: ఎన్. విజయ (రూ. 25,000), తృతీయ బహుమతి: కె. నిర్మల (రూ. 20,000), నాల్గవ, ఐదవ: వి. నాగమణి (15వేలు), వి. రమాదేవి (10వేలు), 6 నుంచి 10 స్థానాల్లో నిలిచిన వారికి తలా రూ. 5,000 అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... "మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ అందరి ఆశీస్సులు కోరుకుంటున్నాను. ఈ ముగ్గుల పోటీలు మన సంస్కృతికి అద్దం పడుతున్నాయి. 80 ఏళ్లు దాటిన వృద్ధురాలు కూడా ఈ వయస్సులో పోటీలో పాల్గొనడం చాలా గొప్ప విషయమని ప్రశంసిస్తూ ఆమెకు ప్రత్యేకంగా రూ. 2 వేలు బహుమతిగా ఇచ్చారు. 11 నుంచి 20 స్థానాల వారికి రూ. 2వేలు చొప్పున, 21 నుంచి 30 స్థానాల వారికి ప్రత్యేక బహుమతులు అందజేయడంతో మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

## స్వామి వివేకానంద ఆశయాలతో యువత ముందుకు సాగాలి



- వెల్టూర్ గ్రామ యువకులు

**పెద్దమందడి,జనవరి12(తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతిని గ్రామ యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గ్రామంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జయంతి వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ యువకులు మాట్లాడుతూ.. స్వామి వివేకానంద ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకమని తెలిపారు. లేచి నిలబడండి, లక్ష్యం సాధించే వరకు ఆగవద్దు అనే వివేకానంద సందేశం ప్రతి యువకుడు ఆచరించాల్సిన ఆదర్శమని పేర్కొన్నారు. విద్య, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సేవాభావంతో సమాజ అభివృద్ధికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.భారతదేశ ఆధ్యాత్మిక విలువలను ప్రపంచానికి చాటిన మహనీయుడు స్వామి వివేకానంద అని, యువత ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. యువత దేశ భవిష్యత్తు అని, అందుకే వివేకానంద ఆశయాలతో ముందుకు సాగితే దేశం మరింత ప్రగతి సాధిస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దండు అశోక్, పెద్దమందడి మండల బిజెపి మాజీ అధ్యక్షుడు రమేష్, టిడిపి మండల అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసరెడ్డి,కాంగ్రెస్ నాయకులు వడ్డే శేఖర్, ప్రేమ్ సాగర్, మాజీ ఉపసర్పంచ్ నాగమణి నరేష్, బిఆర్ఎస్ నాయకులు రఘువరన్ రెడ్డి, బుసయ్య, ఖాజా హుస్సేన్, శాంతయ్య, దిండు చంద్రశేఖర్, శివానంద, పట్నం సత్తన్న, శ్యాం సుందర్, నిండు బాలరాజ్, తమ్మలి రాములు, యువతతో పాటు పలువురు గ్రామ పెద్దలు, స్థానికులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# మల్లాపూర్ లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు






- స్వామి వివేకానందకు ఘన నివాళులు అర్పించిన నెమలి అనిల్ కుమార్

**మల్లాపూర్, జనవరి 12 (తెలంగాణ ముచ్చట్లు):** భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దశదిశలా చాటిన మహోన్నత వ్యక్తి, యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు సోమవారం మల్లాపూర్ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో ఘనంగా నిర్వహించారు.మల్లాపూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు శివ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నెమలి అనిల్ కుమార్ మాట్లాడుతూ, స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాతగా, దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తంగా చాటిన చైతన్యమూర్తిగా గుర్తుండిపోతారని పేర్కొన్నారు. అలాగే మల్లాపూర్ ప్రాంత యువతకు, ప్రజలకు జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోయలకొండ రాజేష్, హెచ్. మహేష్ నాయక్, నిక్కీ గౌడ్, టిల్లు ముదిరాజ్, మల్లి యాదవ్, దాసరి సాయి పాల్గొన్నారు. అలాగే కాలనీ వాసులు రవీంద్ర, అంజి, యోగి, ఆరిఫ్, వినోద్ గౌడ్, మంజుల, శారదా, భారతి, తాజ్, రాజేష్, హరి, మల్లేష్, శివ, భాను, కుమార్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## స్వామి వివేకానంద ఆశయాలే యువతకు మార్గదర్శకం



- బీజేపీ మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లా కౌన్సిల్ మెంబర్ సంగిశెట్టి రవీంద్రసాగర్

**మల్లాపూర్, జనవరి 12 (తెలంగాణ ముచ్చట్లు):** స్వామి వివేకానంద జయంతినీ పుర స్కరించుకుని శక్తి సాయి నగర్ డివిజన్ బీజేపీ కార్యాలయంలో జాతీయ యువజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం బీజేపీ మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా కౌన్సిల్ మెంబర్ సంగిశెట్టి రవీంద్రసాగర్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్రనాథ్ దత్తా అని, ఆయన రామకృష్ణ పరమహంస శిష్యుడుగా వేదాంతం, యోగా తత్వాలను ప్రపంచానికి పరిచయం చేశారని తెలిపారు. భారతీయ ఆధ్యాత్మిక సంస్కృతిని అంతర్జాతీయ వేదికపై ఘనంగా చాటిన మహనీయుడు వివేకానందుడని అన్నారు.రామకృష్ణ మిషన్ స్థాపన ద్వారా సమాజ సేవకు నూతన దిశ చూపారని, "లేవండి, మేల్కొండి, గమ్యం చేరేవరకు ఆగకండి" వంటి స్ఫూర్తిదాయక సందేశాలతో యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపారని గుర్తు చేశారు. యువత స్వామి వివేకానంద ఆశయాల అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు పి. లింగం గౌడ్, డివిజన్ సెక్రటరీ పుణ్యవతి, సీనియర్ నాయకులు శ్రీనివాసన్ , ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా జనవరి 12న జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటున్నామ ని, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందన్న విశ్వాసాన్ని వివేకానందుడు ఎప్పుడూ వ్యక్తం చేశారని నాయకులు ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# రేవంతన్న సర్కార్ గృహజ్యోతి పథకంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు





- నెమలి అనిల్ కుమార్

**మల్లాపూర్, జనవరి 12 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు గొప్ప ఊరటనిచ్చిందని మల్లాపూర్ డివిజన్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే ఈ పథకం అమలులో భాగంగా, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి మార్గదర్శకత్వంలో మల్లాపూర్ డివిజన్‌లో నెమలి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో లేఖల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించి జీరో బిల్ పొందిన లబ్ధిదారులకు ఈ సందర్భంగా లేఖలు అందజేశారు.ఈ పథకం అమలుతో పేదలు మరియు మధ్యతరగతి కుటుంబాలపై విద్యుత్ ఖర్చు భారం గణనీయంగా తగ్గిందని, ప్రజల జీవితాల్లో ఆర్థిక ఊరట కలిగిందని స్థానికులు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని ఈ సందర్భంగా వారు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో డీఈ సుబ్బారావు, ఏడీఈ దశరథ్, ఏఈ విజయ, మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయి, కోయగూర బాలరాజ్ గౌడ్, ముజీబ్, వి. శ్రీనివాస్, పర్వతాలు, డి. సాయితో పాటు విద్యుత్ శాఖ లైన్‌మెన్లు పాల్గొన్నారు.

## మల్కాజ్‌గిరి సీపీ అవినాష్ మహంతిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి



**మల్కాజ్‌గిరి , జనవరి 12 (తెలంగాణ ముచ్చట్లు):** మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన సీపీ అవినాష్ మహంతి (ఐపీఎస్) ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గంలో శాంతి భద్రతల పరిస్థితి, ప్రజల భద్రతకు సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు. పోలీస్ శాఖతో సమన్వయం పెంచుతూ ప్రజలకు మరింత మెరుగైన భద్రత కల్పించేందుకు కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని ఇరువురు నాయకులు నొక్కి చెప్పారు.ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషించాలని, శాంతియుత వాతావరణం కొనసాగేందుకు అన్ని వర్గాల సహకారం అవసరమని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గోళ్ళురీ అంజయ్య, మేకల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : పొట్లపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# కూకట్పల్లిలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపన





◆ **పేదల భూములకు రక్షణగా ప్రభుత్వం నిలవాలి : ఎంపీ ఈటల రాజేందర్**

**కూకట్పల్లి, జనవరి 12 (తెలంగాణ ముచ్చట్లు):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కూకట్పల్లి లో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో కలిసి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ... సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ శంకుస్థాపన శుభ సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అయితే ఈ శుభకార్యం తో పాటు ప్రజలకు సంబంధించిన కొన్ని కీలక అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు.కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ ప్రాంతం కాంక్రీట్ జంగిల్‌గా మారిందని, అత్యధిక జనసాంద్రత ఉన్న ఈ ప్రాంతంలో మిగిలిన ఖాళీ స్థలాలను కబ్జాలు చేయడం గానీ, వేలం వేసి అమ్మడం గానీ కాకుండా ప్రజలకు ముఖ్యంగా సీనియర్ సిటిజన్లకు ఉపయోగపడేలా పార్కులుగా అభివృద్ధి చేయాలని సూచించారు.నలభై, యాభై ఏళ్ల క్రితం ఏర్పడిన లే అవుట్లలోని పార్క్ స్థలాలు, స్కూల్ స్థలాలను బై నంబర్లతో కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. అన్ని చోట్ల సమగ్ర తనిఖీలు నిర్వహించి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు.

సివిల్ తగాదాలు, భూ వివాదాలకు పోలీస్ స్టేషన్లు అడ్డాలుగా మారడం మంచిది కాదని, రెవెన్యూ శాఖే భూ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. దొంగ డాక్యుమెంట్లు సృష్టించి పేదలను వేధిస్తున్న వ్యవహారాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.పేదల భూములకు ప్రభుత్వం రక్షణగా ఉండాలని, అవసరమైతే కమిటీ వేసి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. లేనిపక్షంలో లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు.హెచ్ఎంటి, ఐడిపిఎల్ భూముల్లో 60 గజాల్లో పేదలు నిర్మించుకున్న ఇళ్లను కూలగొట్టవద్దని స్పష్టం చేశారు. బడాబాబులు అక్రమంగా ఆక్రమించిన భూములను మాత్రం తిరిగి స్వాధీనం చేసుకోవాలని అన్నారు. పేదలపై కఠినత్వం, పెద్దలపై నిర్లక్ష్యం అనే భావన ప్రజల్లో ఏర్పడిందని, ఇది మంచిది కాదని తెలిపారు.ఈ అంశాలన్నింటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని మంత్రిని కోరారు. అలాగే ప్రీ బుకింగ్ పేరుతో వేల కోట్ల రూపాయలు వసూలు చేస్తున్న పెద్ద కంపెనీలపై ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు.డిఎస్ఆర్ కంపెనీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సిఎస్ఆర్ నిధులతో ప్రజలకు సేవ చేయాలని సూచించారు. అన్ని పార్టీల వారిని పిలిచి మాట్లాడే అవకాశం కల్పించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ఈటల రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

# కొత్త కియా సెల్టోస్ కార్ ను ఆవిష్కరించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి







◆ **అత్యాధునిక హంగులున్న ఈ మోడల్ మరింత ఆదరణ పొందాలని ఆకాంక్షించిన రామసహాయం**

**ఖమ్మం బ్యూరో, జనవరి 12(తెలంగాణ ముచ్చట్లు):** ప్రముఖ కార్ల తయారీ సంస్థ కియా తన రెండో జనరేషన్ సెల్టోస్ ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సోమవారం నగరంలోని గోపాలపురం వద్ద గల ఆటోమోటివ్ కియా షోరూంలో జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ఆవిష్కరించారు. సేల్స్ జనరల్ మేనేజర్ కే. శ్రీనివాస్, సర్వీస్ మేనేజర్లు వెంకటకృష్ణ, పవన్ ఈ వాహన ప్రత్యేకతలను ఎంపీకి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ...మిడ్ సైజ్ ఎస్యూవీ సెగ్మెంట్లో మంచి ఇంటీరియర్, ఎక్స్టీరియర్లతో పనోరమిక్ సన్ రూఫ్ తో ఎంతో ఆకర్షణీయంగా ఉందని కొనియాడారు. ఈ సందర్భంగా కియా షోరూం నిర్వాహకులు మాట్లాడుతూ.. మన రహదారులకు తగినట్లుగా మోడల్ రూపకల్పన జరిగిందని, బోల్డ్ స్టైలింగ్, వెర్సెటల్ ఇంజన్ ఆప్షన్లను అందిస్తుందని వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డిని షోరూం సిబ్బంది ఘనంగా సత్కరించగా.. సెల్టోస్ మంచి ఆదరణ పొందాలని ఆకాంక్షిస్తూ ఎంపీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ (టీఏసీ) సభ్యులు ఉమ్మినేని కృష్ణ, కాంగ్రెస్ నాయకులు మొగిలిచర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జయంతి విగ్రహానికి పూల మాల వేసిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, జనవరి 12 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ చాకలి బస్తీలోని స్వామి వివేకానంద కమిటీ హాల్‌లో సోమవారం ఘనంగా నిర్వహించిన స్వామి వివేకానంద 163వ జయంతి ఉత్సవాలకు ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, యువతకు చిరస్మరణీయ ప్రేరణగా నిలిచిన మహానుభావుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. రామకృష్ణ పరమహంస శిష్యుడిగా ఆధ్యాత్మిక జ్ఞానాన్ని సంపాదించి, భారతదేశపు గొప్ప సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి పరిచయం చేసిన మహా పురుషుడు స్వామి వివేకానంద అని తెలిపారు.శరీర బలం, మానసిక బలం, ఆధ్యాత్మిక బలం కలిసినప్పుడే నిజమైన వ్యక్తిత్వం రూపుదిద్దుకుంటుందని స్వామి వివేకానంద బోధించారని గుర్తు చేశారు. విద్య అనేది కేవలం ఉద్యోగ సాధనకు మాత్రమే కాకుండా, జీవితాన్ని నిర్మించడానికి ఉపయోగపడాలని ఆయన సందేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పోజి మధుచారి, సల్ల ప్రభాకర్ రెడ్డి, ముదిగొండ రవి, బూత్కూరి రాజేష్ గౌడ్, నాగుల సురేష్ నేత, బూత్కూరి నవీన్, ఎరా రాకేష్, బూత్కూరి సాయినాథ్ గౌడ్, రాజు, నర్సింగ్, శ్రీనివాస్, రవీందర్, బూత్కూరి గణేష్ పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలకు మంచి స్పందన



◆ **164 ముగ్గులతో శక్తి సాయి నగర్‌లో తెలంగాణ సంస్కృతి వెల్లివిరిసింది**

**మల్లాపూర్, జనవరి 12 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శక్తి సాయి నగర్ డివిజన్ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మల్లికార్జున్ నగర్‌లోని బీజేపీ కార్యాలయంలో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మేడ్చల్-మల్కాజ్‌గిరి కౌన్సిల్ మెంబర్ సంగిశెట్టి రవీంద్రసాగర్, మహిళా నాయకురాలు లలిత ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్‌ఎస్ ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొత్తం 164 మంది మహిళలు రంగురంగుల ముగ్గులు వేసి పోటీల్లో పాల్గొనడం ఎంతో ఆనందకరమని అన్నారు. పల్లెల్లోనే కాదు పట్టణాల్లో కూడా తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలు ఎక్కడా తగ్గలేదని, గొబ్బెమ్మలు, బసవన్నలు వంటి సంక్రాంతి ప్రత్యేక అలంకరణలు చూడటం సంతోషాన్ని కలిగించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దాదాపు 500 నుంచి 600 మంది మహిళలు పాల్గొనడం విశేషమని, మహిళల్లో కనిపించిన ఉత్సాహం అభినందనీయమని కొనియాడారు. సంక్రాంతి పండుగ అంటే ధాన్యం, ధనం, ఆనందం ఇంటికి వచ్చేవేళ అని పేర్కొంటూ, ఈ పండుగను పల్లె సంస్కృతితో జరుపుకోవడం మన అనాదిగా వస్తున్న సంప్రదాయమని అన్నారు.పోటీల్లో గెలుపొందిన మహిళలకు ప్రథమ బహుమతి: రూ.5,000.ద్వితీయ బహుమతి: రూ.3,000.తృతీయ బహుమతి: రూ.2,000.చతుర్థ బహుమతి: రూ.1,000.అలాగే, ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళా సోదరీమణికి ఒక చీరను బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు జి. ఆంజనేయులు సాగర్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు సబితా యాదవ్, సీనియర్ నాయకురాలు అపర్ణ గౌడ్, అఖిల సాగర్, ముత్యం రెడ్డి, డివిజన్ సెక్రటరీ రమేష్ సాగర్, పుణ్యవతి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఈనెల 18న సీపీఐ శతాబ్ది ఉత్సవాలు జయప్రదం చేయాలి




◆ **సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఊట్కూరి రాములు**

**ఎల్కతుర్తి, జనవరి 12: (తెలంగాణ ముచ్చట్లు) :** ఖమ్మంలో ఈనెల 18న జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఊట్కూరి రాములు పిలుపునిచ్చారు.

భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం గోడపోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజల మధ్య ఉండి నిరంతర పోరాటాలు చేసిన ఘన చరిత్ర సీపీఐ పార్టీకే దక్కుతుందన్నారు. కార్మిక, రైతు, విద్యార్థి, యువజన, మహిళా తదితర ప్రజా సంఘాలను నిర్మించి, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిరంకుశ నైజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో సీపీఐ కీలక పాత్ర పోషించిందన్నారు. ఆ ఉద్యమంలో సుమారు నాలుగున్నర వేల మంది అమరులు ప్రాణత్యాగాలు చేసి, మూడు వేల గ్రామాల విముక్తికి, 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేయడంలో దోహదపడ్డారని తెలిపారు. ఆ పోరాటాలే తరువాతి అనేక ప్రజా ఉద్యమాలకు మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు.

భూమి పోరాటాల ద్వారా ఇళ్లులేని పేదలకు ఇంటి స్థలాలు కేటాయించిన ఘనత సీపీఐకే దక్కుతుందన్నారు. నేటి రోజుల్లో పెట్రోలు, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలపై జరుగుతున్న ప్రజా పోరాటాలు సీపీఐ ద్వారానే కొనసాగుతున్నాయని ప్రజలు భావిస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్, జిల్లా సమితి సభ్యులు మర్రి శ్రీనివాస్, మండల కార్యవర్గ సభ్యులు తండ మొండయ్య, నిమ్మల మనోహర్, సుర మొగిలి, అశోక్ రావు, మోహన్ రెడ్డి, ఎంజాల పోశయ్య, ఎం. మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు మున్సిపాలిటీలో ముసాయిదా ఓటర్ల తుది జాబితా విడుదల



◆ **మొత్తం ఓటర్లు 18,866.**
◆ **మహిళలే అధికం.**

**సత్తుపల్లి, జనవరి 12 (తెలంగాణ ముచ్చట్లు):** కల్లూరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ముసాయిదా ఓటర్ల తుది జాబితాను మున్సిపల్ కమిషనర్ ఎం. రామచంద్రరావు సోమవారం అధికారికంగా విడుదల చేశారు. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం ఓటర్ల సంఖ్య 18,866గా నమోదైనట్లు తెలిపారు. ఓటర్ల జాబితాపై వచ్చిన అభ్యంతరాలను పూర్తిగా పరిశీలించిన అనంతరం పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తూ ఈ తుది ముసాయిదా జాబితాను సిద్ధం చేసినట్లు అధికారులు వెల్లడించారు. మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు మొత్తం 40 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొత్తం ఓటర్లలో మహిళలు 9,785 మంది ఉండగా, పురుష ఓటర్లు 9,081 మంది ఉన్నట్లు స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## ఎల్కతుర్తిలో 'తెలంగాణ ముచ్చట్లు' నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




**ఎల్కతుర్తి, జనవరి 12 (తెలంగాణ ముచ్చట్లు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎల్కతుర్తి ఎస్సై ప్రవీణ్ కుమార్ చేత తెలంగాణ ముచ్చట్లు నూతన సంవత్సర క్యాలెండర్‌ను అధికారికంగా ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక ప్రజా సమస్యలను బాధ్యతాయుతంగా వెలుగులోకి తీసుకువస్తూ, సమాజానికి ఉపయోగపడే వార్తలను అందిస్తోందని ప్రశంసించారు. స్థానిక వార్తలతో పాటు ప్రజలకు అవగాహన కల్పించే కథనాలు ప్రచురిస్తూ పత్రిక తన ప్రత్యేకతను చాటుకుంటోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముచ్చట్లు ఎల్కతుర్తి మండల జర్నలిస్ట్ కర్రె తిరుపతి తెలంగాణ ముచ్చట్లు ప్రతినిధులు, పోలీసులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి



-- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తిజనవరి12(తెలంగాణ ముచ్చట్లు):** వనపర్తి పట్టణంలోని వివేకానంద చౌరస్తాలో గల స్వామి వివేకానంద విగ్రహానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ చిన్నారెడ్డి మాట్లాడుతూ.. స్వామి వివేకానంద 1863 జనవరి 12న జన్మించారని, ఆయన జయంతిని భారత ప్రభుత్వం జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. స్వామి వివేకానంద గొప్ప భారతీయ వేదాంతవేత్త, యోగా గురువుగా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందారని అన్నారు. ఆయన రామకృష్ణ పరమహంస శిష్యుడని, రామకృష్ణ మిషన్‌ను స్థాపించి హిందూ మతం, వేదాంత తత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేశారని వివరించారు.1893లో అమెరికాలోని చికాగోలో జరిగిన ప్రపంచ మతాల సమావేశంలో సోదర సోదరీమణులారా అంటూ ప్రారంభించిన ప్రసంగం ద్వారా హిందూ మత గొప్పతనాన్ని విశ్వవ్యాప్తంగా చాటిచెప్పారని గుర్తు చేశారు. నా ఆశలన్నీ నవతరంపైనే అంటూ యువతను ఉద్దేశించి స్వామి వివేకానంద చేసిన పిలుపు నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగి తమ కాళ్లపై తాము నిలబడాలని యువతను ఆయన జాగృతం చేశారని పేర్కొన్నారు.ఆత్మవిశ్వాసం ఉంటే ఏ కార్యాన్నైనా సాధించవచ్చని, పిరికితనం మనిషిని నిర్వీర్యం చేస్తే ఆత్మవిశ్వాసం విజయతీరాలకు నడిపిస్తుందని స్వామి వివేకానంద యువతకు బోధించారని తెలిపారు. నేటి కాలంలో అంతర్జాలం, ఓటీటీలు, సినిమాల ప్రభావంతో యువత గాడి తప్పి మాదక ద్రవ్యాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ, యువత మేలుకొని మాదకద్రవ్యాలను అరికట్టి దేశాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరారు.నైతిక విలువలను పెంపొందించి, మనోబలం-బుద్ధిని వికసింపజేసి, స్వశక్తిపై నమ్మకం పెంచే విద్య దేశానికి అత్యవసరమని అన్నారు. యువత క్రీడల్లో ముందుండాలని స్వామి వివేకానంద ఆకాంక్షించారని గుర్తు చేస్తూ, ఆయన బోధనలు వేలాది మందిని, ముఖ్యంగా యువతను ఉత్తేజపరిచాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా ఏఐపిసి అధ్యక్షులు నాగార్జున, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ బాబా, శంకర్ గౌడ్, వనపర్తి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రాగి అక్షయ్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ ఇర్ఫాన్, మాజీ కౌన్సిలర్ బ్రహ్మం, పెద్దమందడి ఎన్ఎస్‌యూఐ నాయకులు వెంకటేష్ సాగర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోళ్ల వెంకటేష్, అబ్దుల్లా, నందిమల్ల రాము, జానంపేట నాగరాజ్, నందిమల్ల సందీప్, రాంబాబు, ఎంట్ల రవి, విజయ్, చీర్ల రాజేష్, బాల్రాజ్, సిరివాటి సురేష్, చెన్నయ్య, పెద్దమందడి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## శివానందపురి కాలనీలో కన్నులపండువగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



**కీసర, జనవరి 12 (తెలంగాణ ముచ్చట్లు):-** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కీసర మండల పరిధిలోని శివానందపురి కాలనీలో ఆదివారం ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సృజనాత్మకతను రంగవల్లికల రూపంలో ప్రదర్శించారు.ఈ సందర్భంగా కాలనీ వీధులన్నీ రంగురంగుల ముగ్గులతో అలంకరించబడి పండుగ శోభను సంతరించుకున్నాయి. సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే విధంగా మహిళలు వేసిన ఆకర్షణీయమైన ముగ్గులు స్థానికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పండుగ సంస్కృతిని ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ పోటీలు సంక్రాంతి వాతావరణాన్ని ముందుగానే తీసుకొచ్చాయి.కాలనీ వాసులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఈ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు కాలనీ ప్రెసిడెంట్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన సంప్రదాయాలను కాపాడుకోవడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు కాలనీల్లో ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు, మహిళలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముగ్గుల పోటీలతో శివానందపురి కాలనీ సంక్రాంతి సంబరాలతో కళకళలాడింది.





## వెల్టూర్ గ్రామంలో తాగునీటి శుద్ధి కేంద్రం పునఃప్రారంభం

- గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి వెల్టూర్ సర్పంచ్ దండు అశోక్

**పెద్దమందడి,జనవరి12(తెలంగాణ ముచ్చట్లు):** పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో చాలా కాలంగా పనిచేయని స్థితిలో ఉన్న తాగునీటి శుద్ధి కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ దండు అశోక్ శుక్రవారం పునఃప్రారంభించారు. పునఃప్రారంభానికి నోచుకోని ఈ కేంద్రాన్ని పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించి తిరిగి గ్రామ ప్రజలకు వినియోగంలోకి తీసుకువచ్చారు. గ్రామంలో స్వచ్ఛమైన తాగునీటి కొరత కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సర్పంచ్ దండు అశోక్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తాగునీటి శుద్ధి కేంద్రం పునరుద్ధరణ పనులను చేపట్టారు. సాంకేతిక లోపాలను సరిచేసి, నాణ్యమైన తాగునీరు అందే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ దండు అశోక్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆరోగ్యం తమకు అత్యంత ప్రాధాన్యత అని తెలిపారు.శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి రావడం ద్వారా నీటితో వ్యాపించే వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను నిరంతరం కొనసాగిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, యువకులు మరియు గ్రామస్తులు పాల్గొని తాగునీటి శుద్ధి కేంద్రం పునఃప్రారంభాన్ని విజయవంతం చేశారు.






## స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎంపీ ఈటల

**కుత్బుల్లాపూర్, జనవరి 12 (తెలంగాణ ముచ్చట్లు):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని రంగారెడ్డి నగర్ డివిజన్‌లో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు.



ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది రక్తదానం చేసి మానవ సేవకు నిదర్శనంగా నిలిచారు.ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, స్వామి వివేకానంద భారత యువతకు స్ఫూర్తి ప్రదాత అని అన్నారు. భారత దేశ కీర్తిని ప్రపంచవ్యాప్తంగా చాటిన మహనీయుడని కొనియాడారు. "మానవసేవే మాధవ సేవ", "నీ మీద నీకు నమ్మకం ఉంటే సాధించలేనిది ఏమీ లేదు" వంటి వివేకానందుని సూక్తులు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.భారత సంస్కృతి, సంప్రదాయాలను ఉన్నతంగా నిలిపిన వ్యక్తి వివేకానందుడని, భారత జాతి ఒక తాటి మీద నిలబడేలా ఆయన ఇచ్చిన ప్రేరణ అమూల్యమని తెలిపారు. జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించడం మానవ సేవే మాధవ సేవ అన్న భావానికి ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, జనరల్ సెక్రటరీ గిరివర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు గరిగే శేఖర్, డివిజన్ అధ్యక్షులు మణికంఠతో పాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజాహిత కార్యక్రమాలు నిరంతరం చేపడుతున్న కమిటీ సభ్యులను ఎంపీ అభినందించారు.ఇలాంటి సేవా కార్యక్రమాల పరంపర కొనసాగేందుకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు.



## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఇన్సూరెన్స్ కళాజాత

**ఖమ్మం బ్యూరో, జనవరి 12(తెలంగాణ ముచ్చట్లు):** కొణిజర్ల మండలం పెద్దగోపతి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో సోమవారం కళాజాత ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దగోపతి బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ పిఎంజెజెవై, పీఎంఎస్బివై , ఏపీవై, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఇన్సూరెన్స్ స్కీములను బ్యాంకు ఖాతాదారులు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన ఖాతాదారులకు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలను అందరూ వినియోగించుకొని లబ్ధి పొందాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది మరియు బ్యాంకు మిత్ర అశ్విని, ఖాతాదారులు పాల్గొన్నారు.



## మల్లాపూర్‌లో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**మల్లాపూర్, జనవరి 12 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు పథకాలను ఆకర్షితులై మల్లాపూర్, జెఎన్ఎన్యుఆర్ఎం ఫేజ్ 2 కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకుడు ఎస్వి కిట్టు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇన్చార్జ్ మందమూల పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా సోమవారం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వాసు, రాజు, షబ్బీర్, సానియా, స్వీటీ, శ్వేత, లలిత, సఖి, లక్ష్మి, జయమ్మ, ప్రమీల, గీతాదేవి, శాంతి దేవి, ఫెరోస్ ఖాన్, హరీష్, అన్వర్, రాంప్రసాద్ మరియు మరికొంత మంది స్థానికులు పాల్గొన్నారు.కాంగ్రెస్ నేతలు, కొత్త సభ్యుల చేరికతో పార్టీకి మద్దతు మరింత బలపడుతుందని, స్థానిక ప్రజాసేవలో ఇది కీలకంగా మారుతుందని తెలిపారు.

## డీజిల్ కాలనీ ఆలయం ముందు ముగ్గుల పోటీలు



**కాజీపేట్ జనవరి 12 (తెలంగాణ ముచ్చట్లు) :** వరంగల్ పశ్చిమ మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మాజీ చీప్ విప్ శ్రీ దాస్యం వినాయభాస్కర్ ఆదేశానుసరం సోమవారం జిహెచ్ఎంసి పరిధిలోని 47వ డివిజన్ డీజీల్ కాలనీ అభిఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని సంక్రాంతి సంబరాల మొగుల పోటీలు నిర్వహించడం జరిగినది. గెలుపొందిన వారికీ బహుమతులు అందించడం జరిగినది.ఇట్టి కార్యక్రమం లో స్థానిక 47 వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు, 58వ డివిజన్ కార్పొరేటర్ ఇమ్మడి లోహిత రాజు, 47వ డివిజన్ మహిళ అధ్యక్షులు పూర్ణిమ జాసేఫ్,49వ డివిజన్ అధ్యక్షులు. రజిత, ఎర్ర కవిత, బిఆర్ ఎస్ పార్టీ నాయకులు నార్లగిరి రమేష్, బంగారు నవీన్, తాండమళ్ళ వేణు, నయీమ్ జుబేర్, ఆఫ్జాల్, రాబోర్ట్, సునంద్, కాళేశ్వరం శ్రీకాంత్, కందుకురి విజయ్,జన్ను శంకర్, అయాన్ జుబేర్, లతోపాటు స్థానిక ప్రజలు పాల్గున్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లోనే మధిర పట్టణ అభివృద్ధి జరిగింది






**ఖమ్మం బ్యూరో, జనవరి 12 (తెలంగాణ ముచ్చట్లు):** మధిర లో పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం లో మాజీ పార్లమెంట్ సభ్యులు, ఎన్నికల ఇంచార్జ్ నామ నాగేశ్వరరావు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లోనే మధిర మున్సిపాలిటీ అభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం నాడు మధిర నియోజకవర్గం కేంద్రం మధిర లో పార్టీ కార్యాలయం నందు మాజీ జడ్పీ చైర్మన్, పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు అధ్యక్షతన జరిగిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇటీవల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు లతో ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతలతో హైదరాబాదులో మీటింగ్ జరిగిందని, ఈ సందర్భంగా నాయకులకు రాబోయే మున్సిపల్ ఎన్నికల విషయమై దిశా నిర్దేశం చేసారని అందులో భాగంగా ఈరోజు

- **కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో మధిర మున్సిపాలిటీకి చేసింది శూన్యం...**
- **ఆరు గ్యారెంటీల కార్డు కాదు భట్టి భాకీ కార్డు తో ప్రజల్లోకి వెళ్తాం**
- **మాజీ ఎంపీ నామ**

మధిర పట్టణ ముఖ్య నేతలతో కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు ముగిసిన మధిర మున్సిపల్ అభివృద్ధికి చేసింది శూన్యం అన్నారు. జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కూడా అధికార పార్టీ ఎన్ని ఇబ్బందులు పెట్టిన మెరుగైన ఫలితాలు సాధించామని అ ఎన్నికల్లో పార్టీ గుర్తు లేనప్పటికీ మెజారిటీ సర్పంచ్ స్థానాలను గెలుచుకున్నామని గుర్తు చేశారు కానీ ఈ ఎన్నికల్లో కారు గుర్తు ఉంటుంది కాబట్టి కేసీఆర్ పాలన కోరుకునే ప్రతి ఒక్కరు కారు గుర్తు కోసం చూస్తున్నారని తద్వారా ఇంకా మంచి ఫలితాలను సాధించడం ఖాయం అన్నారు. కాంగ్రెస్ మోసం మాటలు , అమలు సాధ్యం కాని 420 హామీలు ఇవ్వడం ప్రజలు వాటిని నమ్మడం వల్లే గత అసెంబ్లీ ఎన్నికల్లో నష్టం జరిగిందన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో ఇచ్చిన గ్యారెంటీ భట్టి విక్రమార్క ప్రజలను దాచుకోండి అధికారం లోకి రాగానే ఈ కార్డు ఉంటే చాలు మీకు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని పదే పదే చెప్పారని మరి ఇప్పుడు ఆ కార్డు ఎందుకు పనికిరాకుండా పోయిందన్నారు. ఆ గ్యారెంటీ కార్డు ఉంటే సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పిన భట్టి విక్రమార్క ను ఎందుకు అమలు చేయడం లేదని నిలదీయాలి అన్నారు. ఈ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు ఎక్కడ అని ప్రశ్నిస్తూ భట్టి బాకీ కార్డు కొట్టించి ఇంటింటికి వెళ్లి ప్రచారం చెయ్యాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మధిర మున్సిపాలిటీ లో 2014 తరువాత జరిగిన అభివృద్ధి చూడాలని ప్రజలకు అర్థం అయ్యేలా ప్రచారం చెయ్యాలన్నారు. మధిర లో 100 పడకల ఆసుపత్రి బీఆర్ఎస్ హయాంలో కట్టిందని భట్టి ఇప్పుడు రిబ్బన్ కట్ చేసి క్రెడిట్ తీసుకోవాలని చూస్తున్నాడన్నారు. మధిర పట్టణం లో రైతు వేదికలు, డంపింగ్ యార్డు, ఇండోర్ స్టేడియం, ట్యాంక్ బండ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, అంబేద్కర్ విగ్రహం, కోర్టు భవనం, అంబేద్కర్ కమ్యూనిటీ హాల్, రిజిస్టర్ ఆఫీస్, పార్కులు నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ సహ అన్ని కేసీఆర్ పాలనలో మాత్రమే జరిగాయని తరువాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పేరుతో రోడ్లను ధ్వంసం చేశారని వాటి మర్మతులే చేయలేని వారు పట్టణ అభివృద్ధి చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ హయాం లో చేసిన భివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వెళ్లి వివరించాలని ఆయన గులాబీ పార్టీ శ్రేణులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజల్లో అలానే అన్ని వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, రాష్ట్రం లో తిరిగి మళ్లీ అధికారం లోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అన్నారు. అలానే మధిర మున్సిపాలిటీ లో కూడా మూడో సారి విజయం సాధించి గులాబీ జెండా ఎగరేస్తాం అన్నారు. మీటింగ్ తర్వాత మధిర పట్టణం లో టీడీపీ నుండి కొందరు నాయకులు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సమావేశం లో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు





# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి..

- **అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**
- **ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం బ్యూరో, జనవరి -12(తెలంగాణ ముచ్చట్లు):** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ప్రజల అర్జీలను స్వీకరించారు.

ఖమ్మం సారధి నగర్ కు చెందిన ఎస్.కే. అతిర్ 48వ డివిజన్ పరిధిలో తమ ఇంటి ప్రక్కన అనధికారీకంగా కారం, పిండీ మిల్లు నడుపుతున్నారని, దీనివల్ల తమ ఇంట్లో కుటుంబ సభ్యులకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, కాలనీ యందు ఉన్న ఈ మిల్లును మార్చాలని దరఖాస్తు చేసుకోగా, ఈఈ పీసీబీకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

వైరా పట్టణం శాంతినగర్ కు చెందిన కే. వేంకటేశ్వర్లు తనకు 69 సంవత్సరాల వయస్సు ఉందని, వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి గ్రామానికి చెందిన కే. రమేష్ సిద్ధారం గ్రామానికి సంబంధించిన రేషన్ షాప్ డీలర్ పోస్ట్ ఖాళీగా ఉన్నట్టు తెలిసిందని, తనకు అర్హత ఉన్నందున ఆ పోస్ట్ మంజూరు చేయాల్సిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు సబ్ కలెక్టర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

మధిర మండలం చిలుకూరి గ్రామ నివాసులు గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపును రద్దు చేయాలని దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.

ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# కాకరవాయి నూతన పాలకవర్గానికి కిఫ్ సత్కారం..

- **జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా కాకరవాయి నూతన పాలకవర్గానికి కిఫ్ ఘన సత్కారం**



**ఖమ్మం బ్యూరో, జనవరి 12(తెలంగాణ ముచ్చట్లు):** స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో డాక్టర్ కొత్తపల్లి రాములు అధ్యక్షతన కిఫ్ అధ్యక్షులు గుండెబోయిన గంగరాజు ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గాన్ని కిఫ్ సభ్యులు శాలువాలతో కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కిఫ్ సభ్యులు మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధికి పాలకవర్గం ప్రజలతో సమన్వయంగా పని చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామంలో చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమం పారదర్శకంగా, నిబంధనల ప్రకారం జరగాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గ్రామ యువత అభివృద్ధికి ఉపాధి అవకాశాలు, విద్య, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పరిశుభ్రత కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలన్నారు. గ్రామ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని, జాతీయ యువజన దినోత్సవం స్ఫూర్తితో యువత సమాజ సేవలో ముందుకు రావాలని కిఫ్ సభ్యులు పిలుపునిచ్చారు. అనంతరం యువజన సంఘం కోసం కార్యాలయం ఏర్పాటు చేయాలని సర్పంచ్ గూడూరు ఉపేందర్ ను సభ్యులు అభ్యర్థించారు. గూడూరు ఉపేందర్, కచ్చితంగా కార్యాలయం ఏర్పాటు చేసి యువతకు అన్ని సౌకర్యాలను అందిస్తాను అని హామీ ఇచ్చారు.నూతన పాలకవర్గ సభ్యులు స్పందిస్తూ, గ్రామ ప్రజలు తమపై ఉంచిన విశ్వాసానికి తగిన విధంగా పనిచేస్తామని తెలిపారు. గ్రామ సమగ్రాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకు తెలియజేస్తూ పారదర్శకంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కిఫ్ సభ్యులు అందిస్తున్న సహకారం, సూచనలతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అంబాల అంజి,పన్నెండు మంది వార్డ్ మెంబెర్స్ తో పాటుగా కిఫ్ సభ్యులు కొలిశెట్టి శ్రీనివాస్, భూక్యా వెంకటేష్,గంట్ల మధుసూదన్,నల్లగట్టు ఉపేందర్,కొత్తపల్లి రవి,గుండెబోయిన గంగరాజు,డా.ఉప్పలయ్య,కొలిశెట్టి వెంకటేశ్వర్లు గ్రామ ప్రజాణికం, యువజన సంఘాల ప్రతినిధులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎన్నికల హామీల అమలులో సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ముందంజ



- **ఉప్పల్ నియోజకవర్గంలో గృహ జ్యోతి పథకం ద్వారా లక్ష కుటుంబాలకు లబ్ధి పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్, జనవరి 12 (తెలంగాణ ముచ్చట్లు):** ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకాల రూపంలో అమలు చేస్తున్నారని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో గృహ జ్యోతి పథకం కింద లక్ష కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని ఆయన తెలిపారు. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని కేసీఆర్ నగర్‌లో సోమవారం డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క నుంచి వచ్చిన గ్రీటింగ్స్‌ను గృహ జ్యోతి పథకం లబ్ధిదారులకు పరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులై నెలకు 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే పేదలు, మధ్యతరగతి కుటుంబాలకు జీరో బిల్లు కింద ఉచిత విద్యుత్ సరఫరా అందిస్తున్నామని తెలిపారు. గృహ జ్యోతి పథకం ప్రజలపై ఆర్థిక భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు.అదేవిధంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డీఈ సుబ్బారావు, ఏడీఈ రవీందర్ రెడ్డి, ఏఈ కిరణ్, ఆకారపు అరుణ్ పటేల్, రఫీక్, కొల్చల్మే స్వామి కాలనీ అధ్యక్షులు గౌటి సామి, సందీప్, భాస్కర్, శివశంకర్ గౌడ్, నాగమల్లయ్య, ఆర్ కాసింగౌడ్, ఉదయ్ యాదవ్, చల్లారావు, కే భాగ్యలక్ష్మి, కొండకింది సునీత, మీసాల లక్ష్మి, నాగలక్ష్మి, నర్సింగ్మమత, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# విలేఖరి నల్లంటి రాంబాబు పరామర్శించిన: డాక్టర్ మట్టా



**సత్తుపల్లి, జనవరి 12 (తెలంగాణ ముచ్చట్లు):**సత్తుపల్లి మండల పరిధిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విలేఖరి నల్లంటి రాంబాబును రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పరామర్శించారు. వేంసూరు-విజయవాడ ప్రధాన రహదారిపై రాణి ఫంక్షన్ హాల్ సమీపంలో డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పాల్గొని మోటార్ బైక్‌పై వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. రోడ్డును దాటుతున్న క్రమంలో విజయవాడ వైపు వేగంగా వచ్చిన కారు బైక్‌ను ఢీకొనడంతో నల్లంటి రాంబాబుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో ఆయన వెన్నుపూసకు బలమైన దెబ్బ తగలగా, కాలు విరిగింది. స్పృహ కోల్పోయిన ఆయనను స్థానికులు వెంటనే స్థానిక పట్టణంలో రఘురాం ఆసుపత్రికి తరలించారు.

అనంతరం ఖమ్మంలోని వేద ఆసుపత్రిలో ఎక్స్‌రే, ఎంఆర్ఐ, సిటీ స్కాన్ పరీక్షలు నిర్వహించగా, వెన్నుపూస భాగంలో తీవ్రమైన వాపు ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. సుమారు రెండు నెలల పాటు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని సూచించారు.

ఈ విషయం తెలుసుకున్న డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సిద్ధారం గ్రామానికి చేరుకుని నల్లంటి రాంబాబును పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్య నివేదికలను పరిశీలించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కమిటీ నాయకులు, సిద్ధారం గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిపేట జాతర ఏర్పాట్లను సమీక్షించిన డిసిపి దార కవిత



**కాజీపేట్ జనవరి 12 (తెలంగాణ ముచ్చట్లు):** కాజీపేట్ మండలం మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అమ్మవారిపేట గ్రామం నందు ఈ నెల 28 నుండి 31 వరకు జరగనున్న శ్రీ మేడారం జాతరకు సంబంధించిన బందోబస్త్ తోపాటు రక్షణ తదితర అంశాల గురించి వరంగల్ పోలీస్ కమిషనరేట్ సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత స్వయంగా పరిశీలించారు. అంతే గాకుండా జాతర యొక్క 4 రోజులలో ఏ రోజు ఏమి జరుగుతుంది ఎంత జనాభా వస్తారు, యాత్రికులకు ఏలాంటి సౌకర్యలు ఏర్పాట్లు గతంలో ఏవైనా అనుకోని సంఘటనలు జరిగాయా జాతర కార్యవర్గం సభ్యులు ఎవరెవరు ఏమి పని చేస్తున్నారని వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సెంట్రల్ జోన్ డిసిపిదార కవిత మాట్లాడుతూ అమ్మవారిపేట గ్రామం లోస్వయంభువు గా వెలిసిన సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవడం ఆనందంగా ఉంది. ఈసారి జాతరకు పటిష్టమైనబందోబస్త్ ఏర్పాటు చేస్తున్నాము. భక్తులకు ఎటువంటి ఆపదలు లేకుండా క్షేమంగా అమ్మవార్లను దర్శించుకునే విధంగా క్యూలైన్లను ఏర్పాటు చేసి జాతర ప్రశాంతంగా జరిగేలా చూస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాజిపేట్ ఏసిపి ప్రశాంత్ రెడ్డి , మడికొండ ఇన్స్పెక్టర్ శ్రీ పుల్యాల కిషన్ , సిబ్బంది స్థానిక కార్పొరేటర్ జలగం అనిత రంజిత్ ఆలయ చైర్మన్ కోడూరి భిక్షపతి పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్: బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక
మంగళవారం - 13 - జనవరి 2026





# పోటా పోటీగా కొనసాగుతున్న జాతీయస్థాయి సీనియర్ కోకో పోటీలు

**కాజీపేట్ జనవరి 12 (తెలంగాణ ముచ్చట్లు):** హనుమకొండ జిల్లా కాజీపేట్ జంక్షన్ సమీపంలోని రైల్వే స్టేడియంలో కొనసాగుతున్న 58వ జాతీయస్థాయి సీనియర్ కోకో ఛాంపియన్షిప్ 202526 టోర్నమెంట్ వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారుల నడుమ పోటీలు రెండో రోజు పోటాపోటీగా నిర్వహించబడ్డాయి. దేశ నలుమూలల నుండి వచ్చిన క్రీడ కారులు, అభిమానులతో స్టేడియం కిక్కిరిసిపోయింది తెలంగాణ కోకో అసోసియేషన్ ప్రెసిడెంట్ జంగా రాఘవరెడ్డి అస్సాం వర్సెస్ తమిళ నాడు మహిళలు, హర్యానా వర్సెస్ మధ్య భారత్ మహిళలు, చత్తీస్గడ్ వర్సెస్ పోలీస్,



ఢిల్లీ వర్సెస్ హర్యానా పురుషుల మధ్య జరిగే మొదటి మ్యాచ్ లకు టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఉదయం సెక్షన్లో మహిళ పురుష 33 జట్లు సాయంత్రం 31 జట్లు మొత్తం 64 క్రీడ జట్టులు మైదానంలో క్రీడ లకు అఫీషియల్స్ సమక్షంలో క్రీడాకారు లు పోటీపడ్డారు. పట్టణంలో జరుగుతున్న జాతీయ స్థాయి కోకోపోటీలను ప్రత్యక్షంగా తిలకించేందుకు క్రీడాకారులు అభిమాను లు భారీగా తరలివచ్చారు . ఈ కార్యక్రమం లో ఇండియా కోకో ఫెడరేషన్ కార్యదర్శి ఉక్కర్ సింగ్, కోశాధికారి శర్మ, రాష్ట్ర కోకో ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి, డి వై ఎస్ ఓ అశోక్ కుమార్, అజీజ్ ఖాన్, కైలాసం యాదవ్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ తోట శ్యాం ప్రసాద్ బోర్డ్ చైర్మన్లు కుసుమ సదానందం, కన్వీనర్ సూర్య ప్రకాష్ తదితరులతో పాటు వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన సంఘాల అధ్యక్ష కార్యదర్శులు టీం మేనేజర్లు అఫీషియల్స్, రిఫ్రిస్ కోకో సీనియర్లు, క్రీడాకారులు లతోపాటు తదితరులు పాల్గొన్నారు .





## రోడ్డు ప్రమాదంలో గాయపడిన విలేఖరి రాంబాబును పరామర్శించిన.!

- డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్.

**సత్తుపల్లి, జనవరి 12 (తెలంగాణ ముచ్చట్లు-):** సత్తుపల్లి మండల పరిధిలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విలేఖరి నల్లంటి రాంబాబును రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పరామర్శించారు. వేంసూరు-విజయవాడ ప్రధాన రహదారిపై రాణి ఫంక్షన్ హాల్ సమీపంలో డాక్టర్ మట్టా దయానంద్ విజ యకుమార్ పుట్టినరోజు సందర్భంగా నిర్వ హించిన ర్యాలీలో పాల్గొని మోటార్ బైక్‌పై వె ళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. రోడ్డును దాటుతున్న క్రమంలో విజయవాడ వైపు వేగంగా వచ్చిన కారు బైక్‌ను ఢీకొనడం తో నల్లంటి రాంబాబుకు తీవ్ర గాయాలయ్యా యి. ఈ ఘటనలో ఆయన వెన్నుపూసకు బలమైన దెబ్బ తగలగా, కాలు విరిగింది. స్పృహ కోల్పోయిన ఆయనను స్థానికులు వెంటనే స్థానిక పట్టణంలో రఘురాం ఆసు పత్రికి తరలించారు. అనంతరం ఖమ్మంలో ని వేద ఆసుపత్రిలో ఎక్స్‌రే, ఎంఆర్ఐ, సిటీ స్కాన్ పరీక్షలు నిర్వహించగా, వెన్నుపూస భాగంలో తీవ్రమైన వాపు ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. సుమారు రెండు నెలల పాటు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ విషయం తెలుసుకున్న డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమా ర్ సిద్ధారం గ్రామానికి చేరుకుని నల్లంటి రాంబాబును పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, వైద్య నివేదికలను పరిశీలించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కమిటీ నాయకులు, సిద్ధారం గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





## పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**జఫర్గడ్ , జనవరి12( తెలంగాణ ముచ్చట్లు):** మండలం లోని సాగరం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసం వర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గర్భ కోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించ డం జరిగింది ఈ శిబిరంను గ్రామ సర్పంచ్ తాటికాయల మమత చైతన్ కుమార్ ఉపస ర్పంచ్ కత్తుల సుమన్ ప్రారంభించినారు. ఉప్పుగల్ పశువైద్య ధికారి డా . కాకుమాను శ్రీనాథ్ ముఖ్యఅతిథిగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ లింగనిర్ధారణ విర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించి నచో ఆడ దూడలు మాత్రమే పుట్టుతాయని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసు కోవాలని కోరడం జరిగింది ఈ శిబిరంనకు వచ్చిన పాడి పశువులకు ఉప్పుగల్ పశువై ద్యాధికారి కాకుమాను శ్రీనాథ్ గారు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది ఈ శిబిరంలో 46పశువులు రాగా 16 ఎదుకు రాని 23 దూడలకు నట్టల నివారణ మందులు 6గెదేలకు కృత్రిమ గర్భధారణ 14గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపినారు శిబిరంలో వి.ఏ.కొండేటి. కుమార్ , గోపాలమిత్ర సూపర్వైజర్ వై .రాజేశ్వర్ రావు, గోపాల మిత్రులు కత్తుల లచ్చయ్య , గుజ్జరి రాజు గ్రామ పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# వెల్టూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలి

- పెద్దమందడి మండల బీజేపీ మాజీ అధ్యక్షుడు రమేష్ డిమాండ్

**పెద్దమందడి,జనవరి12(తెలంగాణ ముచ్చ-ట్లు):** పెద్దమందడి మండలంలోని వెల్టూర్ గ్రామాన్ని వెంటనే మండల కేంద్రంగా ప్రకటించాలని పెద్దమందడి మండల బీజేపీ మాజీ అధ్యక్షుడు రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ..వెల్టూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని గత అనేక సంవత్సరాలుగా ప్రజల నుంచి బలమైన డిమాండ్ వినిపిస్తోందన్నారు. ఈ డిమాండ్‌ను సాధించేందుకు గతంలో వెల్టూర్ గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో కలిసి రిలే నిరాహార



దీక్షలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. ఆ ఉద్యమానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు పార్టీలకతీ తంగా మద్దతు తెలిపారని తెలిపారు.గత ప్ర భుత్వ హయాంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వెల్టూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటిస్తామని హామీ ఇచ్చారని, కానీ ఆ హామీని అమలు చేయడంలో విఫలమయ్యా రని విమర్శించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార సమయంలో వనపర్తి ఎమ్మె ల్యే తుడిమేగా రెడ్డి కూడా వెల్టూర్‌ను మండల కేంద్రంగా ప్రకటిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారని రమేష్ గుర్తు చేశారు. అయితే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకొని వెల్టూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించే దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ఈ అంశంపై అన్ని రాజకీయ పార్టీల నాయకులకు, ఎమ్మె ల్యేలకు, జిల్లా కలెక్టర్లకు, ఆర్డీవోలకు వినతి పత్రాలు సమర్పించినట్లు ఆయన తెలిపారు. జాతీయ రహదారికి ఆనుకుని ఉన్న వెల్టూర్ గ్రామానికి అన్ని రకాల రవాణా సౌకర్యా లు అందుబాటులో ఉన్నాయని, ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు అవసరమైన వసతులు కూడా అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్నారు. వెల్టూర్‌ను మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తే చుట్టుపక్కల గ్రామాల ప్రజల కు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, తద్వారా ప్రాంతం సమగ్ర అభివృద్ధి చెందు తుందని రమేష్ అభిప్రాయపడ్డారు.ప్రభు త్వం ప్రజల ఆకాంక్షలను గుర్తించి వెంటనే నిర్ణయం తీసుకుని వెల్టూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని ఆయన మరోసారి గట్టిగా కోరారు.

## కాప్రా లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**కాప్రా, జనవరి 12 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల్ కాప్రా గాంధీనగర్‌లోని కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, రామకృష్ణ మఠం వ్యవస్థాపకులు స్వామి వి వేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షులు బి. శివరామకృష్ణ, కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు - ఎస్ ఆర్ సి సంస్థ ఎండీ తన్నీరు శ్రీహరి, కాంగ్రెస్ యువ నాయకుడు రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.విఠల్ నాయక్ మాట్లాడుతూ రామకృష్ణ పరమ హంస ప్రియ శిష్యుడు అయిన స్వామి వివేకానంద విదేశాలలో యోగ, హిందూ మత మహత్యాన్ని ప్రపంచానికి చాటి చె ప్పారని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని ప్రపంచ వేదికలపై ప్రాచుర్యం చేసిన మహానుభావుడని కొనియాడారు. లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షులు బి. శివరామ కృష్ణ మాట్లాడుతూ స్వామి వివేకానంద సమాజంపై అత్యంత ప్రభావం చూపిన మహనీయుడని, తన రచనలు, సూక్తుల ద్వారా యువతకు స్ఫూర్తిదాయకమైన మార్గదర్శనం చేశారని అన్నారు. ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్స వంగా జరుపుకుంటున్నామన్నారు.కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు మాట్లాడుతూ షికాగోలో జరిగిన ప్రపంచ సర్వమత మహాసభలో స్వామి వివేకానంద హిందూ మతం, భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటుతూ చారి త్రక ప్రసంగం చేశారని గుర్తు చేశారు. కుల, వర్ణ వివక్షను తీవ్రంగా వ్యతిరేకించిన గొప్ప సంస్కర్తగా పేర్కొన్నారు.సీనియర్ కాంగ్రెస్ నాయకులు తన్నీరు శ్రీహరి మాట్లాడుతూ యువత స్వామి వివేకానంద ఆశయాలను ఆచరణలో పెట్టాలని, శారీరక, మానసిక దృఢత్వంతో సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ యువ నాయకుడు రాకేష్ యాదవ్ మాట్లాడుతూ పిరికితనం మనిషిని నిర్వీర్యుడిని చేస్తుం దని, ఆత్మవిశ్వాసమే విజయానికి మార్గ మని వివేకానంద చెప్పిన సూక్తులు నేటి యువతకు దిక్సూచిగా నిలుస్తాయని అన్నా రు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఏఎంసీ మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు, గాం ధీనగర్ యువజన సంఘం ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు జి. బాలయ్య, హరి, రాజు, మనోజ్ కుమార్, ప్రణవ్ సాయి, మల్లేష్, సన్నీ, పల్లెదావఖానా సిబ్బంది యం. మంజుల (ఎంపిహెచ్ఏఎఫ్), ఆశా వర్కర్లు వి. ప్రసన్న, పి. వాణి తదితరులు పాల్గొన్నారు.

## వందేళ్ల సీపీఐ పోరాటాల, ఉద్యమాల స్ఫూర్తితో బలమైన ప్రజా పోరాటాలు నిర్వహిస్తాం



- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి యం.ఎల్.ఏ కునంనేని.
- రఘునాధపాలెం మండలం నుండి సీపీఐలో చేరికలు.
- పార్టీ కండువ కప్పి పార్టీలోకి సాధరంగ ఆహ్వానించిన కునంనేని.

**ఖమ్మం బ్యూరో,జనవరి 12, (తెలంగాణ ముచ్చట్లు):** వందేళ్ల సీపీఐ పోరాటాల, ఉద్య మాల స్ఫూర్తితో బలమైన ప్రజా పోరాటాలు నిర్వహిస్తాం అన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి యం.ఎల్.ఏ కునంనేని.సాంబశివరా వు పిలుపునిచ్చారు. స్థానిక గిరి ప్రసాద్ భవన్ లో సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం.హేమంత్ రావు,జిల్లా కార్యదర్శి దండి.సురేష్ సమక్షంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి యం.ఎల్.ఏ కునంనేని.సాం బశివరావు రఘునాధపాలెం మండలం పుటన్ తండా గ్రామానికి చెందిన బానోత్. నాగేశ్వరరావు, కోయచలక గ్రామానికి చెందిన తేరగొర్ల.మధు,జంగాల.మధు, ధరిపతి.చందు,మల్లప.మహేష్,కామేపల్లి మండలం అడవి మద్దులపల్లి గ్రామానికి చెందిన సత్తి.రాములు పలు కుటుంబాలు వివిధ పార్టీల వారికి సీపీఐ ఎర్రజెండా కప్పి పార్టీలోకి సాధరంగ ఆహ్వానించి పార్టీలో చేర్పించుకోవడం జరిగింది.ఈ సందర్భం గా కునంనేని మాట్లాడుతూ సిపిఐ వందేళ్ల కాలంలో అన్ని వర్గాల సమస్యలపై నిత్యం పోరాడిందని,పోరాటాల, ఉద్యమాల స్ఫూర్తితో బలమైన ప్రజా పోరాటాలు నిర్వ హిస్తాం అన్ని ఆయన తెలిపారు.ఈ కార్య క్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జితేందర్ రెడ్డి గారు, రాష్ట్ర సమితి సభ్యులు ఎర్ర.బాబు,జిల్లా నాయకులు చింతల.రమే ష్,మండల నాయకులు చీనా,షేక్.ఖజాబీ పాల్గొన్నారు.

## జాతీయ అండర్-17 ఫుట్‌బాల్‌కు లోకేష్ నాయుడు ఎంపిక – గ్రామీణ ప్రతిభకు జాతీయ గుర్తింపు


**పెద్దమందడి,జనవరి12(తెలంగాణ ముచ్చట్లు):** గ్రామీణ ప్రాంత యువ క్రీడాకా రుడి ప్రతిభ జాతీయ స్థాయిలో మరోసారి వెలుగులోకి వచ్చింది.పెద్దమందడి మండలం జగత్‌పల్లి గ్రామానికి చెందిన యువ ఫుట్ బాల్ క్రీడాకారుడు కె. లోకేష్ నాయుడు జాతీయ స్థాయి అండర్17 ఫుట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ వినోద్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.డిసెంబర్ 11 నుంచి 13వ తేదీ వరకు నల్గొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన అండర్17 రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీల్లో హకీంపేట క్రీడా పాఠశాల తరపున ప్రాతినిధ్యం వహించిన లోకేష్ నాయుడు అద్భుత ఆటతీరుతో ప్రత్యేక గుర్తింపు పొందారు. పోటీల సం దర్భంగా ఆయన చూపిన వేగం, చురు కుదనం, సమయస్ఫూర్తి సెలెక్టర్లను ఆక ట్టుకోవడంతో జాతీయ స్థాయి జట్టుకు



ఎంపికైనట్లు వినోద్ కుమార్ తెలిపారు. జాతీయ స్థాయి అండర్17 ఫుట్ బాల్ పోటీలు ఈ నెల 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు హర్యానాలో నిర్వహించను న్నట్లు తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక పోటీల్లో పాల్గొని రాష్ట్రానికి, అలాగే తన స్వగ్రామా నికి మంచి పేరు తీసుకురావాలనే లక్ష్యం తో లోకేష్ నాయుడు సిద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు. లోకేష్ ఎంపికపై గ్రామస్తు లు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# అద్దె భవనంలో తహసిల్దార్ కార్యాలయం..



- **కనీస వసతుల్లేక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు.**
- **ప్రజావాణిలో కలెక్టర్ ఫిర్యాదు చేసిన సామాజిక కార్యకర్త ఆర్మీ రవి.**

**ఖమ్మం బ్యూరో, జనవరి 12 (తెలంగాణ ముచ్చట్లు):** పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలంలోని తహసిల్దార్ కార్యాలయం ప్రస్తుతం అద్దె భవనంలో అరకొర వసతులతో కొనసాగుతోంది. నిత్యం పదుల సంఖ్యలో వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజానీకానికి కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.కార్యాలయానికి సరైన పార్కింగ్ సౌకర్యం లేకపోవడం, తాగునీరు మరియు టాయిలెట్ వసతులు లేక ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, రైతులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది.

ఈ నేపథ్యంలో తక్షణమే సొంత భవనం మంజూరు చేయాలని ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు సుద్ధవాగు తండ సర్పంచ్, సామాజిక కార్యకర్త ఆర్మీ రవి తెలిపారు.రెవెన్యూ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే తహసిల్దార్ కార్యాలయం ఈ విధంగా కనీస వసతులేక కొనసాగుతుండటం ఆందోళనకరమని ఆయన అన్నారు. ఇక్కడ పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తహసిల్దార్ కార్యాలయాల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని వ్యాఖ్యానించారు.

ప్రభుత్వ పెద్దలు చెప్పేది కొండంత, చేసేది గోరంత అన్నట్లు ఈ కార్యాలయం నడుస్తుండటం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. కలెక్టర్ మరియు ప్రభుత్వ పెద్దలు వెంటనే స్పందించి శాశ్వత భవనం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, అప్పటివరకు కార్యాలయానికి వచ్చే ప్రజలకు కనీస వసతులు అయినా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# మహబూబ్‌నగర్–నారాయణపేటలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



**మహబూబ్‌నగర్, జనవరి 12 (తెలంగాణ ముచ్చట్లు):** మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు అభినందనలు తెలియజేస్తూ, పార్టీని బలోపేతం చేసే దిశగా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, తాను మున్సిపల్ మంత్రిగా పనిచేసిన కాలాన్ని గుర్తు చేశారు. 2014కు ముందు మహబూబ్‌నగర్ పట్టణం ఎలా ఉండేదో, ఈ రోజు ఎలా మారిందో అందరికీ తెలుసన్నారు. మహబూబ్‌నగర్‌తో పాటు నారాయణపేట, వనపర్తి, నాగర్‌కర్నూల్, గద్వాల్ వంటి పట్టణాలు కూడా గత పదేళ్లలో గణనీయంగా అభివృద్ధి చెందినట్లు తెలిపారు. ఇది సాధ్యమైంది అంటే కేసీఆర్ నాయకత్వమే ప్రధాన కారణమని స్పష్టం చేశారు.

పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి కార్యక్రమాల ద్వారా పల్లె-పట్టణం అన్న తేడా లేకుండా సమగ్ర అభివృద్ధి చేశామని కేటీఆర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కొద్ది తేడాతో ఓడిపోయినప్పటికీ, బీఆర్ఎస్ హయాంలో చేసిన అభివృద్ధిని ప్రజలు మర్చిపోలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లైనా, కొత్తగా ఒక్క అభివృద్ధి పనికీ శ్రీకారం చుట్టలేదని విమర్శించారు.

పల్లెల్లో గతంలో ట్రాక్టర్లు, నీటి ట్యాంకర్లు, ఇంటింటి నల్లా కనెక్షన్లు, స్ట్రీట్‌లైట్లు, డంపింగ్ యార్డులు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేసి గ్రామాలకు కొత్త రూపు ఇచ్చామని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం ట్యాంకర్లలో నీళ్లు లేవని, ట్రాక్టర్లకు డీజిల్ లేదని, వీధి దీపాలు వెలగడం లేదని కాంగ్రెస్ పాలనపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

ఈ ఆత్మీయ సమ్మేళనం ద్వారా బీఆర్ఎస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని, ప్రజల మధ్యకు వెళ్లి వాస్తవాలను వివరించాలని కేటీఆర్ నాయకులకు సూచించారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేస్తే మళ్లీ ప్రజల మద్దతుతో అధికారంలోకి రావడం ఖాయమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.



# వైబ్రెంట్ కాలేజీలో "తెలంగాణ ముచ్చట్లు క్యాలెండర్" ఆవిష్కరణ

**హన్మకొండ,జనవరి12(తెలంగాణ ముచ్చట్లు):** హనుమకొండ జిల్లాలోని వైబ్రాంట్ అకాడమీ కాలేజీ ప్రాంగణంలో తెలంగాణ ముచ్చట్లు తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముచ్చట్లు ఎడిటర్ బొల్లెపాక రాజేష్‌తో కలిసి వైబ్రాంట్ అకాడమీ డైరెక్టర్ చిట్టేటి రాజేందర్ రెడ్డి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజానికి సరైన సమాచారం అందించడంలో తెలుగు దినపత్రికల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యా సంస్థలు,మీడియా మధ్య కొనసాగుతున్న అనుబంధం విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడంతో పాటు సామాజిక బాధ్యతను చాటుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కాలేజీ ఇంచార్జ్ రఘుపతి ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ లావుడియా పల్లవి రాజు నాయక్, కాలేజీ ప్రిన్సిపాల్ శశికుమార్, రాము తదితరులు పాల్గొన్నారు.

# నా భర్త చేతిలోనే రిమోట్ – ప్రియాంక చోప్రా

'గోల్డెన్ గ్లోబ్స్ 2026' అవార్డు వేడుకలకు నిక్కీ గ్లేజర్‌తో పాటు ప్రియాంక చోప్రా కూడా వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. మొత్తానికి అంతర్జాతీయ వేదికపై ప్రియాంక అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇక ఈ వేడుక ప్రారంభానికి ముందు తన భర్త నిక్ జొనాస్‌తో కలిసి ఆమె రెడ్ కార్పెట్‌పై ఫొటోలకు పోజులిచ్చింది. ఐతే, ఈ వేదికపై ఒక ఆసక్తికర ప్రశ్నకు ప్రియాంక చోప్రా సరదాగా బదులిస్తూ.. ఇంట్లో రిమోట్ ఎవరి చేతిలో ఉంటుందని అడగ్గా.. నిక్ చేతిలోనే ఉంటుందని తెలిపింది. ప్రియాంక చోప్రా కంటే ముందు ఆమె భర్త నిక్ మాట్లాడుతూ.. 'గతేడాది మాకు చాలా గొప్పగా గడిచింది. టీవీలో ఏం చూడాలి అనే విషయంలో మా ఇంట్లో ఒకరితో ఒకరం గొడవపడం. ఎవరికి నచ్చింది వాళ్లు చూస్తాం'' అని నిక్ చెప్పాడు. దీనికి ప్రియాంక చోప్రా స్పందిస్తూ.. 'నిక్‌కు నచ్చిన సినిమానే చూడమని చెబుతాను. నేను నా ఐప్యాడ్‌లో చూస్తాను' అని ఆమె తెలిపింది. 2018లో పెళ్లి చేసుకున్న ప్రియాంక నిక్ జొనాస్ లు 2022లో తల్లిదండ్రులయ్యారు. వారికి ఓ కుమార్తె ఉంది.



# రాజా సాబ్ ర్యాంపేజ్.. తగ్గడం లేదుగా..!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన లేటెస్ట్ చిత్రం 'ది రాజా సాబ్' థియేటర్లలో సందడి చేస్తోంది. దర్శకుడు మారుతి తెరకెక్కించిన ఈ సినిమా హారర్ ఫాంటసీ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ప్రభాస్ పర్ఫార్మెన్స్‌కు అభిమానులతో పాటు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ లభిస్తోంది. ఇక ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర మంచి రన్ కంటిన్యూ చేస్తోంది.

ఈ సినిమాను చూసేందుకు ప్రేక్షకులు పెద్ద ఎత్తున ఆసక్తిని చూపుతున్నారు. ఈ క్రమంలో ప్రముఖ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్ బుక్ మై షో లో 'ది రాజా సాబ్' చిత్రానికి ఇప్పటివరకు ఏకంగా 1.7 మిలియన్ టికెట్లు అమ్ముడైనట్లు తెలుస్తోంది. ఇంత భారీ మొత్తంలో టికెట్ బుకింగ్స్ జరగడంతో ఈ సినిమాకు ఎలాంటి క్రేజ్ ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఈ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటించగా సంజయ్ దత్ కీలక పాత్రలో నటించారు. థమన్ సంగీతం అందించిన ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రొడ్యూస్ చేశారు.






# శ్రీలల ఆశలపై నీళ్లు.. ఇప్పుడైనా సేఫ్ గేమ్ ఆడాల్సిందే..!

టాలీవుడ్‌లో వరుస హిట్ చిత్రాలతో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల ఇటీవల కష్టకాలంలో పడింది. ఆమెకు విజయాల కంటే పరాజయాలే ఎక్కువగా ఎదురవుతున్నాయి. వరుసగా సినిమాలు చేస్తూ అభిమానులను ఎంటర్‌టైన్ చేయాలని ఈ బ్యూటీ భావిస్తోంది. కానీ, ఈ క్రమంలో ఆమె తీసుకుంటున్న తొందరపాటు నిర్ణయాలపై విమర్శలు ఎదురవుతున్నాయి. అదే సమయంలో ఖాళీ దొరికినప్పుడల్లా హిందీ, తమిళ చిత్రాలపై కూడా దృష్టి పెట్టింది. ఈ క్రమంలో శివకార్తికేయన్ నటించిన 'పరాశక్తి' లో ఆమె నటించగా, ఈ సినిమా తమిళంలో రిలీజ్ అయింది.

నీ, 'పరాశక్తి' చిత్రం అక్కడి ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయింది. ఈ మూవీకి అక్కడ చాలా నిరాశాజనకమైన రెస్పాన్స్ దక్కింది. దీంతో ఈ చిత్రం భారీ డిజాస్టర్ దిశగా సాగుతోంది. గత కొన్ని సంవత్సరాలుగా శివకార్తికేయన్ మంచి చిత్రాలు చేసినప్పటికీ, 'పరాశక్తి' ఆయన కెరీర్‌లో ఇటీవలి కాలంలోనే అతిపెద్ద ఫ్లాప్‌గా నిలుస్తోంది. ఈ సినిమాతో శ్రీలీలకు తమిళంలో కూడా చేదు అనుభవం ఎదురైంది.

ప్రస్తుతం ఆమె పవన్ కల్యాణ్ సరసన 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్‌ను పూర్తి చేసింది. అలాగే కార్తిక్ ఆర్యన్ హీరోగా అనురాగ్ బసు దర్శకత్వంలో తెరకెక్కిన ఆమె తొలి హిందీ చిత్రాన్ని కూడా ముగించింది. అయితే ఇప్పటివరకు కొత్త తెలుగు సినిమాను ప్రకటించలేదు. రాబోయే రోజుల్లో కొత్త ప్రాజెక్టులకు సంతకం చేసే ముందు శ్రీలీల మరింత జాగ్రత్తగా ఆలోచించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in